గెస్ట్ హౌస్‌లో ప్రజా దర్బార్

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రివర్యులు వివరించారు. ఈ సమస్యలను ఓపికగా విన్న మంత్రి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో నీటి సమస్య ఉన్న గ్రామాల వివరాలను తమకు తెలియజేయాలని కూడా ప్రజలకు తెలిపారు. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 14 మే 2025 | 8 పేజీలు

కుర్చీల పాపం.. కార్మికులకు శాపం.!

- వేతనం అందని వైనం.. కడుపు మంటతో ఆందోళన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న సుమారు 1250మంది కార్మికులు జీతాలు అందక ఆందోళనలో ఉన్నారు. అసలే చిన్నప్రాణాలు నెల వచ్చేసరికి పాల బిల్లు, కరెంట్ బిల్లు, ఇంటి అద్దె, ఇవన్నీ జీతం పైనే ఆధారపడి ఉంటుంది కుటుంబం అటువంటి దీనస్థితిలో కొందరు కార్మికులు జీవనం సాగిస్తున్నారు. జీతాలు కార్మికులకు అందకపోవడానికి కారణం కడప నగర పాలక సంస్థ 2025 -2026 సంవత్సరంకు సంబంధించిన బడ్జెట్ సమావేశం జరగకపోవడమే కార్మికులకు శాపంగా మారింది. నగరపాలక సంస్థలో గత ప్రభుత్వంలో అంతా ఆమె మేయర్ మరో పక్క ఉపముఖ్యమంత్రి మరో పక్క కమలాపురం ఎమ్మెల్యే కూర్చుని సర్వసభ్య సమావేశం జరిపేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిపాలనలో కొన్ని మార్పులు రావడం వలన మేయర్ తన ఇరువైపులా ఉన్న కుర్చీలను తీసేసి పరిపాలన అందించేందుకు సన్నద్ధమయ్యారు. ఎందుకు ఏక్షిభవించని కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నాకు కుర్చీ కావాలంటూ గత సర్వసభ్య సమావేశంలో సమావేశం పూర్తయ్యేంతవరకు అలానే సమావేశం పూర్తి చేశారు. అప్పటినుండి సర్వసభ్య సమావేశం జరగలేదు. ప్రస్తుతం మార్చి తర్వాత జరగవలసిన బడ్జెట్ సమావేశం జరగకపోవడంతో కార్మికులకు అందించాల్సిన జీతాలు సకాలంలో అందకపోవడంతో కార్మికులు ఆందోళనలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు జీతాలు నెల నెల పడుతున్నప్పటికీ కింద స్థాయిలో పనిచేస్తున్న కార్మికులు ఒక్క నెల జీతం రాకపోయేసరికి వారి జీవితాలు విలవిలలాడుతున్నాయి. ఇప్పటికే అరాకొర అప్పులు చేసినప్పటికీ అప్పు ఇచ్చిన వారు ఒకపక్క వడ్డీ కట్టమని వేధిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ రాజకీయ నాయకులు చేస్తున్న చదరంగంలో కార్మికుల కడుపు మంట ఆరేదెలా.

లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

- ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: శ్రీ లక్ష్మినృసింహ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పుల్లంపేట మండలం దేవరకొండ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. వరలక్ష్మి, తనయులు విశాల్, వికాస్ దేవరకొండ గ్రామంలో అడుగుపెట్టగానే గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా

2లో

వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: వాట్సాప్ ద్వారా ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. గురువారం వాట్సాప్ మనమిత్ర స్టాండీని రాయచోటి కలెక్టరేట్లో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తోందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందేందుకు 9552300009 నెంబర్ కు వాట్సాప్ లో హాయ్ అనే మెసేజ్ పెడితే సరిపోతుందని, తర్వాత వాట్సాప్ లో వచ్చే సూచనల ప్రకారం ప్రజలు తమకు కావలసిన సేవలను పొందచ్చున్నారు. ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా రెవెన్యూ, ఏపీఎస్ఆర్టీసీ, టీటీడీలో బుకింగ్, అన్నా క్యాంటీన్లో టోకెన్ బుకింగ్, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ స్టేటస్, పంచాయతీరాజ్ సేవలు, తదితర సేవలను పొందొచ్చున్నారు. జిఎస్ డబ్ల్యూఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి మాట్లాడుతూ వాట్సాప్ మనమిత్ర స్టాండిలను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేస్తామని, దానిమీద ఉన్న క్యూ ఆర్ కోడును స్కాన్ చేయడం ద్వారా గవర్నెన్స్ ను ఉపయోగించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, ఆ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శత్రు దుర్భేద్యంగా నిలిచి సిందూర్ విజయం సాధించిన భారత సైనికులు

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: -పాకిస్థాన్ దాడు ల సమయంలో భారత గగనతల భారత సైనికులు శత్రు దుర్భేద్యంగా నిలిచి సిందూ ర్ విజయం సాధించారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పేర్కొన్నారు.భారత సైని కులు విజయం సాధించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు మంగళవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పర్యవేక్షణలో తమిళనాడు రాష్ట్రంలోని పల మదిర చోళయ్ షష్టి షణ్ముఖ తదితర పవిత్రమైన దేవాలయాలలో రెండవ రోజు మంగళవారం జనసేనపార్టీ సైనికు లు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకా లు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్థాన్ క్షిప ణులను భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్ధవంతంగా ఎదుర్కొని తిప్పికొట్టింద న్నారు. ఉగ్రవాదుల కు మద్దతు గా పాకిస్థాన్ రంగంలోకి దిగి భారీ నష్టాన్ని మూటకట్టు కుందన్నారు. భారత్‌తో పెట్టు కుంటే అన్ని విధాలా నష్టపోతామని పాకి స్థాన్ కు ఇప్పుడు గుర్తొచ్చింద న్నారు. భారత్ ప్రజలు దేవాలయాలలో చేసిన

2లో

ఉపాధి శ్రామికులకు అండగా కూటమి ప్రభుత్వం

- ప్రమాద భీమా 50000వేల నుండి 4లక్షల రూపాయలకి పెంపు ప్రమాద భీమా చెల్లించడానికి
- మే నెల చివరి వరకు గడువు

విశాలాంధ్ర-వేముల: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతి శ్రామికులకు ప్రమాద భీమా వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఉపాధి హామీ పని చేసే శ్రామికులు సంఘటనా స్థలంలో పలు కారణాలతో మృతి చెందిన ,గాయపడిన ఈ భీమా వర్తిస్తుంది వేముల మండలం పరిధిలో దాదాపుగా 9774మంది ఉపాధి శ్రామికుల ఉన్నారు వీరిని ప్రధానమంత్రి సురక్షణ యోజన , ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాల పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ క్రమంలో ఉపాధి కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వివరాలతో భీమాను నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అధికారులు భావించారు ఈ ప్రమాద బీమా ఉపాధి పనులు చేసే శ్రామికులకు చాలా విధాలుగా ఉపయోగపడుతుందని ఉపాధి పనులు చేసే సమయంలో శ్రామికులు ప్రమాదవశాస్తూకానీ గుండెనొప్పితో గాని, వడదెబ్బ గాని, పాముకాటుతో గాని తదితర కారణాలతో వారు చనిపోతే వారి వారసులకు ఒక్కో బీమా ద్వారా రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం వస్తుందని శాశ్వత అంగవైకల్యం కలిగే లక్ష రూపాయలు పరిహార అందుతుంది అని ఈ క్రమంలో వివిధ వయసున్న వారికి రెండు పథకాల ద్వారా బీమా సౌకర్యం కల్పించినారు ఈ రెండు పథకాల కింద ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 18 ఏళ్ల నుంచి 70 ఏళ్ల మధ్య వయసున్నవారు పి ఎం జీవనజ్యోతి బీమా పథకానికి 18 నుంచి 50 సంవత్సరాలు ఉన్నవారు అర్హులని తెలిపారు గత ప్రభుత్వం ప్రమాదం జరిగినప్పుడు లేదా మరణం సంబంధించినప్పుడు 50000 నుంచి 25వేల రూపాయల చొప్పున చెల్లించారు ప్రస్తుతం కూటమి సర్కార్ శ్రామికులకోసం ఈ రెండు భీమా సౌకర్యం తీసుకుని వచ్చింది ప్రమాదవ శాస్తూ మరణించిన

లేదా అంగ వైకల్యం చెందిన వారికి భీమా వర్తింప చేసి నష్ట పరిహారం చెల్లించి వారికి ఆర్థికంగా అండ దండగా నిలవాలని భావించింది అందువల్ల ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమాను అధికం చేసినది రెండు బీమాల ద్వారా సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు ప్రయోజనాన్ని చేకూర్చే విధంగా చర్యలుచేపట్టింది గతంలో ఈ పథకాని డిఆర్డిఏ ద్వారా అమలు చేసేవారు చాలామంది శ్రామికుల కు ఈ భీమా ల గురించి అవగాహన లేకపోవడం వల్ల కేవలం కొంతమంది మాత్రమే ఈ పథకాన్ని వినియోగించుకున్నారు తెలియని వారు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయి ... భీమా ప్రీమియం ను స్థానిక తపాలా కార్యాలయంలోనూ లేదా బ్యాంకులలోను చెల్లించే వెసులు బాటు కల్పించింది శ్రామికులు బ్యాంక్, తపాలా కార్యాలయాల్లో నగదు పొదుపుచేసుకోవడానికి ఖాతాలు ప్రారంభించి ఉన్నారు వారి ఖాతాలను ఆధార్ కార్డులతో అనుసంధానం చేసి ఈ ప్రీమియం చెల్లించి విధంగా చర్యలు తీసుకున్నారు బీమా ప్రీమియంను ఏడాదికి 20రూపాయలుగా నిర్ణయించారు ఈ ప్రీమియం చెల్లించడానికి మే నెలాఖరు వరకు సమయం ఉంది. అని ఉపాధి పని శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలి అధికారులు సూచించారు.

నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నిరసన ఉద్యమం చేపడుదాం..

విశాలాంధ్ర-పులివెందుల: మైనార్టీ బోర్డ్ ఆస్తుల సంరక్షణ కోసం కలిసి పోరాడుదాం అని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు రౌండ్ టేబుల్ సమావేశంలో ముస్లిం మత పెద్దలు పిలుపునిచ్చారు. రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను కాపాడుకునే బాధ్యత అందరిదిని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరం నిరసన ఉద్యమం చేపడుద్దామని పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ నందు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో వక్స్ పరిరక్షణ జేఏసీ ఏర్పాటుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ పెద్దలు, క్రిస్టియన్ మైనారిటీ మత పెద్దలు మరియు బడుగు బలహీన వర్గాల సంఘ నాయకులు సమావేశం అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజుల కాలంలో ఇనాముగా ఇచ్చిన మతపరమైన ఆస్తులు ప్రళయం వరకు సంబంధిత మతపరమైన శాఖల ఆధీనంలో పరిరక్షించబడాలి అని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ ఆస్తుల సంరక్షణ వక్స్ బోర్డ్ పరిధిలో ఇప్పటివరకు పర్యవేక్షించబడుతున్నాయి. అయితే బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను పెంచుతూ రెచ్చగొట్టే పనులు చేస్తూ ప్రాథమిక హక్కులను హరిస్తూ నల్ల చట్టాలను అమలు చేస్తున్న ధోరణి ప్రజాస్వామ్య దేశంలో ఐక్యత భావాలను హరిస్తున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం వక్స్ బోర్డ్ ఆస్తులను ప్రభుత్వ ఆధీనంలో కి తీసుకురావడానికి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టింది దీని ద్వారా లక్షల కోట్లు విలువచేసే ఆస్తులను స్వాధీనపరుచుకొని నెమ్మదిగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న కార్పొరేట్ రంగానికి ముట్టపెట్టడం ఖాయమని అన్నారు. ప్రస్తుతం వక్ఫుర్డ్ ఆస్తులు తర్వాత చర్చికి సంబంధించిన ఆస్తులు ఆ తర్వాత దేవాదాయ శాఖకు సంబంధించిన మాన్యాలను కూడా బిజెపి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకెళ్లే దిశలో ఆలోచన విధానం ఉందని వారు పేర్కొన్నారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏర్పాటుచేసిన రాజ్యాంగంలో నీ ప్రాథమిక హక్కులను హరించే విధంగా బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను ఏర్పాటు చేసి బిల్లులను ప్రవేశపెట్టుతుంటే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో లేరని భారీ ఎత్తున ఉద్యమాలు, ర్యాలీలు, సమావేశాల ద్వారా తమ నిరసన వ్యక్తపరుస్తూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజల గుండెల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఐక్యత భావాలను పెంచే విధంగా ఉండాలి తప్ప విభజించు పాలించు అన్న ధోరణిలో ఉండకూడదు తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బర్డ్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఇషాక్ మౌలానా, జిల్లా జేఏసీ నాయకులు హుసేన్ బాషా (బాబు), మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, హాఫ్ గంగాధర్ రెడ్డి,అఖిలపక్ష సంఘ నాయకులు వెంకటరమణ, గఫూర్, చర్చ్ పాస్టర్స్ మృత్యుంజయుడు, ఆనంద్ రావు, రైతు కవి కొండారెడ్డి, బడుగు బలహీన వర్గాల నాయకులు, ముస్లిం మత పెద్దలు మసీదు ముత్తవళీలు ధర్మపండితులు అబ్దుల్లా మౌలాన,నూరుల్లాహ్ షబ్బీర్ ఖయుం, ఖాదర్‌బాషా, షఫీ, జిలాన్, నూర్ భాషా సంఘ నాయకులు ఓ రసూల్, బాబు, సర్వలి, తదితరులు పాల్గొన్నారు.

శత్రు దుర్భేద్యంగా నిలిచి సిందూర్ విజయం సాధించిన భారత సైనికులు

మొదటి పేజీ తరువాయి

పూజలు అభిషేకాలు నిర్వహించడంతో భారత సైనికులకు దేవుడు ఆత్మస్థైర్యాన్ని మనోధైర్యాన్ని ప్రసాధించారన్నారు. మన సైనికులకు అండగా నిలబడి పూజలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ప్రజలందరిపై ఉందన్నారు. ఉగ్రదాడులలో మృతి చెందిన సైనికుల ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు దైవబలం ప్రసాదించాలని పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజలలో జనసేన పార్టీ సైనికులు జోగినేని మణి, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, గడేకుల రమణ, ఆలం రమేష్, మాదాసు నరసింహ, గొబ్బూరు హరి, పసుపులేటి వెంకటరమణ, తాతంశెట్టి నరసింహ ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఉండాలంటే ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలన్నారు. అప్పుడే మానసిక ప్రశాంతత లబిస్తుందన్నారు. ముక్కా రూపానందరెడ్డి కుటుంబం ప్రజల అందరికీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి సింగమాల రఘునాథరెడ్డి, తనయులు విశ్వనాథ్ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పిఎస్ వేణు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

కలెక్టర్‌ను కేకే కొట్టాల గ్రామస్తులు

- కేకే కొట్టాల గ్రామంకి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద నష్ట పరిహారం ఇవ్వాలి ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-వేముల: కొట్టాల గ్రామం దగ్గర వున్న టైలింగ్ పాండ్ వల్ల నష్టపోయిన కొట్టాల గ్రామాన్ని యాజమాన్యం తీసుకొని పునరావాసం, మరియు పర్మెంట్ ఉద్యోగాల అవకాశం, అర్ అండ్ ప్యాకేజీ నష్టపరిహారం ఇవ్వవలసింది ఎంపీ అవినాష్ రెడ్డి కెకే కొట్టాల గ్రామస్తులు కలెక్టర్‌ను కోరడం జరిగింది అప్పటి వరకు టైలింగ్ పాండ్ నిర్మాణ పనులు పూర్తిగా నిలిపివేయాలి అని కలెక్టర్ గారిని కె కే కొట్టాల గ్రామస్తులు కోరగా ఇందుకు జిల్లా కలెక్టర్ గారు సానుకులంగా స్పందించి వీలైన అంత త్వరలో కేకే కొట్టాల గ్రామాన్ని మరియు టైలింగ్ పాండ్ ను సందర్శించి కేకే కొట్టాల గ్రామస్తులకు న్యాయ్యం చేస్తాను అని హామీ ఇచ్చారూ అని ఎంపీ అవినాష్ రెడ్డి కె కే కొట్టాల గ్రామస్తులు తెలిపారు ఈ కార్యాక్రమంలో అంకిరెడ్డి, అలవాలపాటి మనోహరెడ్డి కొట్టాల గ్రామ సర్పంచ్ రంగనాతం, సింగంశెట్టి మోహన్ బాబు, సింగంశెట్టి శ్రీనివాసులు, ఆకుల రాజశేఖర్, పాలెం గంగాధర్, ఈ కార్యక్రమంలో పాలుగొనడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ: కడప విభాగము

షార్ట్ టెండర్ ప్రకటన

Tender notice No:02/EE/RIC/KDP/2025-26 తేదీ: 13.05.2025

వైఎస్ఆర్ జిల్లా యందు 94.80లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 14పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ 20.05.2025 టెండర్ స్వీకరణకు చివరి తేదీ 26.05.2025 మ 3.30గంటల వరకు

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

కార్యనిర్వాహక ఇంజనీర్

అన్న కుమార్తె వివాహానికి వస్తే.. చెల్లెలు బ్యాగులో బంగారం మాయం

- ఏఎస్పీకి బాధితురాలు ఫిర్యాదు

విశాలాంధ్ర-రాజంపేట: తోడబుట్టిన అన్న కుమార్తె వివాహానికి అన్న ఇంటికి విచ్చేసిన చెల్లెలు బ్యాగులోని బంగారం మాయమైన సంఘటన రాజంపేటలో ఆలస్యంగా వెలుగు చూసింది. 343గ్రాములు బంగారాన్ని పోగొట్టుకొని కంగు తిన్న చెల్లెలు చేసేదేమీ లేక మంగళవారం రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డేని ఆశ్రయించి ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరింది. వివరాలలోకి వెళితే రాజంపేట విద్యుత్ నగర్ లో నివాసం ఉంటున్న తన అన్న కుమార్తె వివాహానికి నాగమణి అనే మహిళ తిరుపతి నుంచి రాజంపేటకు విచ్చేసి తన వెంట తీసుకువచ్చిన 343గ్రాముల బంగారం వధువు స్వగృహంలో ఉంచితే ఆ బంగారం మాయమయింది. దొంగలించిన వ్యక్తులను గుర్తించి తమ బంగారం తమకు అందేలా చర్యలుచేపట్టాలని బాధిత మహిళ సానరెడ్డి నాగమణి ఏఎస్పికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఏప్రిల్ 28వ తేదీ రాజంపేటలోని విద్యుత్ నగర్ లో నివాసం ఉంటున్న తన సోదరుడు జోగి సుదర్శన్ రెడ్డి కుమార్తె సాయి నందిని వివాహ వేడుకలలో పాల్గొనేందుకు తన కుమార్తె వర్షిణి తో కలిసి సాయంత్రం 6 గంటలకు సమయంలో రాజంపేటకు విచ్చేసి తమ వెంట బంగారం నగలతో కూడిన లగేజ్ బ్యాగ్ ను తన అన్న గృహంలోని బెడ్ రూమ్ లో ఉన్న మంచం పైన పెట్టి బంధువులతో ముచ్చటించామన్నారు అనంతరం మంచం పైనున్న బ్యాగ్ను మంచం కింద భద్రపరిచామన్నారు. రాత్రి 10:30గంటలకు నిద్ర ఉపక్రమించే ముందు డ్రెస్సులు మార్చుకునేందుకు తమ కుమార్తె వర్షిని బ్యాగును ఓపెన్ చేసినప్పుడు బంగారం అందులో ఉందని తర్వాత ఆ రాత్రి ఆ గదిలో మా అన్న జోగి సుదర్శన్ రెడ్డి, మా వదిన జోగి చెంగమ్మ, మా కుమార్తె వర్షిణి, పెళ్లి కుమార్తె సాయి నందిని, మా అత్త పోలి సరోజమ్మ నేను నిద్రించామన్నారు. మరుసటి ఉదయం అనగా 29వ తేదీ 6గంటలకు నిద్ర లేచి పెళ్లి పనుల్లో నిమగ్నమై ఉన్న తాము 10 గంటల సమయంలో స్నానానికి వెళ్లేందుకు బ్యాగు ఓపెన్ చేయగా అందులో చిందరవందరగా దుస్తులు ఉన్నాయి. అందులో ఉన్న బంగారం కనిపించలేదు. ఇదే విషయం తన అన్నతో పాటు బంధువులకు తెలిపి సీసీ ఫుటేజ్ని పరిశీలించామన్నారు. మేము ఎవరిని గుర్తించలేకపోవడంతో అదే రోజు అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. మా కుమార్తె, కుమారుడుతో కలిసి మేము నిద్రించిన రూములో వస్తువులను వెతికేందుకు ప్రయత్నించగా జోగి సుకన్య అనే మహిళ ఆ రూముకు తాళం వేసి తన దగ్గర ఉంచుకొని మమ్మల్ని అడ్డుకుందన్నారు అదేవిధంగా అదే రోజు జరిగిన పెళ్లికి సైతం సుకన్య వెళ్లకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మేము 19మంది మీద అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసామన్నారు. తర్వాత ఆ 19మంది వద్ద 30వ తేదీ ఏఎస్పీ కార్యాలయంలో ఫింగర్ ప్రింట్స్ తీసుకున్నారన్నారని అయితే. చేతి వేలిముద్రలు తీసుకున్న తరువాత జోగి చందన, భక్తవత్సల రెడ్డి, జోగి సుదర్శన్ రెడ్డి, జోగి తేజ కువైట్ కు వెళ్లారన్నారని పేర్కొన్నారు. మే నెల 4వ తేదీ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారన్నారు.. ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత జోగి సునంద, నాశం వర్న కువైట్ కు వెళ్ళటం తన అనుమానాలకు బలం చేకూర్చిందన్నారు. ప్రధాన అనుమానితుడు జోగి సుదర్శన్ రెడ్డి కువైట్ కు వెళ్లినప్పటికీ ఇండియాలో ఉన్న జోగి చెంగమ్మ, జోగి సుకన్య, సరోజనమ్మ లను విచారిస్తే బంగారం ఆచూకీ బయటపడుతుందని వెంటనే ఈ దిశగా విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని ఏఎస్పీకి విన్నవించినట్లు మీడియాకు తెలిపారు.. ఫిర్యాదు మేము చేస్తే మా ఇంటి వద్ద నేను తిరిగిన ప్రదేశాలలో మాత్రమే విచారణ కొనసాగిస్తూ మేము ఫిర్యాదు చేసిన వారిని కానీ వారి గృహాలపైన గాని విచారణ చేయకపోవడం బాధించిందన్నారు. బాధితులమైన మమ్ములను విచారణ చేయడంతో పాటు అనుమానితులను విచారించి నిజం నిగ్గు తేల్చాలన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటికీ అనుమానితులు కువైట్ వెళుతున్నారంటే ఇందులో ఎవరిని అనుమానించాలో అర్థం కావడం లేదన్నారు.

వీధి విక్రయదారుల గుర్తింపునకు సర్వే

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో వీధివిక్రయదారుల గుర్తింపునకు ఈ నెల 20వ తేదీ వరకు సర్వే చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ శేష ఫణి ఆదేశించారు. మంగళవారం ఆయన సచివాలయాల వెల్ఫేర్ సెక్రటరీలు, మెప్మా ఆర్పీలతో ఆయన సమావేశం నిర్వహించారు. 2019లో అప్పటి ప్రభుత్వ హయాంలో గుర్తింపు ప్రక్రియ జరిగిందని తాజాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటి వద్ద కు వెళ్లి వీధి విక్రయ వ్యాపారుల కుటుంబాలను గుర్తించడంతో పాటు వారి స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. కుటుంబ నేపథ్యంలో సేకరించడం ద్వారా వారికి రుణ సదుపాయం దక్కేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ వారికి సూచించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ప్రభుత్వ లేఅవుట్ ఎన్టీఆర్ కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధనరెడ్డి, కమీషనర్ శేషఫణి పరిశీలించారు. ఇక్కడ నూతనంగా నిర్మితమవుతున్న గృహ సముదాయాల్లో ఏర్పాటు చేసిన గ్రావెల్ రోడ్లపై వారు కలియతిరిగారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్రగుంట్ల పట్టణ అభివృద్ధికి విశేషంగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. వీరి వెంట కోఆప్షన్ సభ్యులు మహ్మద్రఫీ కూడా ఉన్నారు.

దేశ రక్షణలో మనవంతు పాత్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల: దేశ రక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఉండాలన్న ఆలోచనతో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంటు ఎన్డీఏ కూటమి ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేశ్రెడ్డి, భారత జవాన్లకు (ఆర్మీ) తమవంతు చేయూతనిచ్చేందుకు వీలుగా నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు హెచ్డీఎఫ్సీ బ్యాంకులో ఖాతా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. భారత దేశ రక్షకులకు (సైన్యం) తమవంతు సహాయం అందించదలచిన వారు ఖాతా నెంబరు 50100807727157 కానీ ఫోన్ పే నెంబర్ 6304090843కు విరాళాలు అందించేలా చర్యలు తీసుకున్నారు. స్వచ్ఛందంగా తమకు తోచిన మేరకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు విరాళాలు అందించేందుకు వీలుగా బ్యాంకులో ఖాతాలు ప్రారంభించారు.

బెంగుళూరు హజ్ యాత్రికులకు సౌకర్యాలు పరిశీలన

విశాలాంధ్ర-మదనపల్లి: రాయలసీమ జిల్లాల నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్తున్న తోటి ముస్లింల యాత్ర సుఖ, సంతోషాలతో సాగాలని, క్షేమంగా తిరిగి రావాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆకాంక్షించారు. రాయలసీమ జిల్లాల నుండి హజ్ యాత్రకు వెళ్తున్న వారికి బెంగుళూరు హజ్ భవనంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. కర్ణాటక హజ్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి దగ్గర వుండి ఏర్పాట్లు పరిశీలించిన పఠాన్ ఖాదర్ ఖాన్ హజ్ యాత్రకు వెళ్ళే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల ప్రత్యేక సలహాదారుల ఏఎం షరీఫ్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా లతో కలిసి రాష్ట్ర హజ్ కమిటి సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ స్కానింగ్, బ్యాగ్ ప్యాకింగ్, లోడింగ్, ట్యాగింగ్, రూమ్ అలాట్మెంట్, ఫుడ్ టోకన్స్ ఇలా అన్ని విధాల సౌకర్యాలను దగ్గర వుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి నాయకులు, సామిజికవేత్త సోహెల్ బాషా, సాజిద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం జరగాలి

- జెన్కో ఎండీని కలిసిన ఎమ్మెల్యే ఆది, ఇన్చార్జి భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) 600 మెగావాట్ల యూనిట్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన సున్నపురాళ్లపల్లె, ఇండ్లసిద్దాయపల్లె, కలమల్ల గ్రామాల రైతు కుటుంబాలకు పరిశ్రమలో ఉపాధి కల్పించి న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి కోరారు. ఈ మేరకు వారు భూ నిర్వాసితులతో విజయవాడలోని ఏపీ జెన్కో ఎండీ చక్రధర్ను కలిశారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమలో ఉపాధి అవకాశం కల్పించడం ద్వారా ఆయా కుటుంబాలను ఆదుకోవాలని వారు చక్రధర్ను కోరారు. భూ నిర్వాసితుల మొరను సావధానంగా ఆలకించిన ఎండీ వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నపురాళ్లపల్లె సర్పంచ్ మణినాథరెడ్డితో పాటు రామ్మోహన్రెడ్డి, ప్రతాప్రెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, మహానందరెడ్డి, దంతం శివశంకర్, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

రూ.50వేలు చొప్పున పరిహారం అందించాలి

- కాంగ్రెస్ ఇన్చార్జి ధ్రువ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న అరటి రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున పరిహారం చెల్లించాలని కాంగ్రెస్పార్టీ పులివెందుల అసెంబ్లీ కో ఆర్డినేటరు ధ్రువకుమార్రెడ్డి, మండల నాయకుడు అనిల్కుమార్రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పులివెందుల మండలం పరిధిలోని ఎర్రబల్లి, కొత్తపల్లి గ్రామాలలో సోమవారం అర్ధరాత్రి గాలివాన బీభత్సానికి దెబ్బతిన్న అరటి పంటలను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నరు. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న పంటలను గుర్తించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపల్లి పంచాయతీలోని రైతు రామాంజనేయులు యాదవ్ 3ఎకరాలలో సాగు చేసిన అరటితోట పూర్తిగా దెబ్బతినిందని, దాదాపు రూ.3లక్షలు ఖర్చు చేశారన్నారు. అరటిపంట దెబ్బతిన్న రైతు రామాంజనేయులతో వారు మాట్లాడి పంటకు పెట్టుబడి ఎంత అయిందని వివరాలు తెలుసుకున్నారు. పులివెందుల ప్రాంతంలో ఇప్పటికీ మూడు పర్యాయాలు పెనుగాలులు సంబవించాయన్నారు. ప్రభుత్వం అందిస్తాన్నన్న హెక్టార్కు రూ.30వేలు ఇస్తే రైతులకు సరిపోదని, ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున ఇవ్వాలన్నారు. ఒక నెల ఉంటే రైతుల చేతికి పూర్తి పంట వచ్చే సమయానికి ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరం ఫోన్ (సంక్షిప్త సమాచార వాహిని) ద్వారా తాసిల్దార్ తో మాట్లాడి దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయ్, వినయ్, సాయి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లాలో అర్హులైన బ్రాహ్మణ కుటుంబాలు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి వి ఎస్ వి ప్రసాదరావు ఒక ప్రకటన లో కోరారు. ఆయన మాట్లాడుతూ చాలా కాలం తర్వాత బ్రాహ్మణ కుటుంబాలకు రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. రాబోవు కాలంలో కూటమి ప్రభుత్వం అన్ని పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటుందన్నారు. అందువల్ల రేషన్ కార్డు అవసరము వున్న అన్ని కుటుంబాలు ఈ విషయం లో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. కొత్తగా పెళ్లి అయిన పిల్లలకు రేషన్ కార్డు ప్రత్యేకంగా తీసుకుంటే భవిష్యత్తులో ఉపయోగం ఉంటుందన్నారు. అంతేకాక ఒంటరి మహిళలకు ప్రత్యేకంగా రేషన్ కార్డు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందువలన ఒంటరి మహిళలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ పరిధి లోని గ్రామ సచివాలయంలో అవసరమైన పత్రాలు ఆధార్ కార్డులు తీసుకుపోతే రేషన్ కార్డు అప్లై చేస్తారని, వచ్చేనెల 7వ. తీదిలోగ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

హజ్ యాత్రకు వెళ్లిన ముస్లిం సోదరులు

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 395మంది ముస్లిం సోదరులు హజ్ యాత్రకు మంగళవారం బెంగళూరు నుంచి వెళ్లారు. వారందరినీ మత పెద్దలు బెంగళూరు హజ్ భవనం నుంచి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విమానాశ్రయానికి తీసుకెళ్లారు. అంతకు ముందు వారందరినీ ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు షరీఫ్, ఏపీ హజ్కమిటీ ఛైర్మన్ హాసన్బాషా, రాష్ట్ర డైరెక్టర్ షేక్ మహబూబ్బాషా (పులివెందుల) లు కలుసుకున్నారు. ప్రయాణానికి సంబంధించిన అన్ని వసతులపై మత పెద్దలు చర్చించారు. వారి సుఖ ప్రయాణం కోరుతూ అక్కడే మజీద్లో ప్రార్థనలు చేశారు. క్షేమంగా తిరిగి రావాలని హజ్ యాత్రికులను దీవించారు.

కమనీయం శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణం

- వేలాదిగా పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర-రాజంపేట: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రములలో ప్రథమమైన భువనగిరి శ్రీలక్ష్మీ సమేత నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత కమనీయంగా సాగింది. శ్రీ లక్ష్మీదేవి సమేత లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన స్వామి వారి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కళ్యాణమహోత్సవంలో పాల్గొనేందుకు తరలిరావడంతో దారులన్నీ భువనగిరిపల్లి వైపు సాగాయి. ఇదిలావుంటే శ్రీ లక్ష్మీదేవి, శ్రీ నృసింహ స్వామి ఉత్సవ మూర్తులను తొలుత పట్టు వస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులను కొలువు దీర్చి వేదపండితులు వేదమంత్రోచ్చనలతో స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న సమయంలో వేలాదిగా తరలి వచ్చిన భక్తులు ఆధ్యాత్మిక భావనతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. స్వామి వారు లక్ష్మీదేవికి మాంగళ్యధారణ చేసే సమయంలో భక్తులు తన్మయత్వంతో ఆ మధుర క్షణాలను వీక్షించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో వేలాదిగా భక్తులు తరలి రావడంతో కళ్యాణ మహోత్సవ ప్రాంగణం ఇసుక వేసినా రాలనంతగా భక్త జన సందోహంతో నిండిపోయింది. ఒకవైపు రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికి మహిళలు, వృద్ధులు సైతం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి, పులకించిపోయారు. ఇదిలావుండగా కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వారికి భువనగిరిపల్లి కోదండరామస్వామి ఆలయం నుంచి కొండపైకి మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య కుమారులు పసుపులేటి వీరప్రదీప్, రమ్య దంపతులు, పసుపులేటి పవన్ కుమార్ సింధు దంపతులు ఆలయ ధర్మకర్తలతో కలిసి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి స్వామి వారికి సమర్పించారు. క్రిష్ణచైతన్య అన్నదాన ట్రస్ట్ కువైట్ అధ్యక్షులు ఇండ్లూరు వజ్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన వారు మజ్జిగ, మంచినీరు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఆలయ ధర్మకర్తలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

ముఖ్య అతిథిగా 7వ అదనపు జిల్లా జడ్జి

ఈ కళ్యాణ వేడుకలలో ముఖ్య అతిథులుగా 3వ అదనపు జిల్లా జడ్జి ఎస్.ప్రవీణ్ కుమార్, ప్రత్యూష దంపతులు, జనసేన నాయకులు అతికారి కృష్ణలు పాల్గొన్నారు.

భారీ పోలీసు బందోబస్తు

భువనగిరిపల్లి కొండపై ఆదివారం నిర్వహించిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎలాంటి అప శృతులు చోటు చేసుకోకుండా ఏ ఎస్ పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఆధ్వర్యంలో అర్బన్ సీఐ రాజా నేతృత్వంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అర్బన్ ఎస్ఐ ఎస్.ఎల్వీ ప్రసాదరెడ్డి, ఏఎస్ఐలు సీ.ఏ.కే ప్రసాద్ వర్మ, ఖాసీంసాబ్, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీసులు, పోలీసులు, హోంగార్డులు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో బందోబస్తు విధులను నిర్వహించారు.

సమ్మెను జయప్రదం చేయండి: కార్మిక సంఘాలు

విశాలాంధ్ర-రాజంపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఉపాధి హామీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్జీవో కార్యాలయం నందు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిట్వేలి రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పందికాళ్ళ మణి, ఉపాధి హామీ సంఘం నాయకులు శంకర్, మధు, నారాయణ, హరి తదితరులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడితేనే ఉపాధి హామీ చట్టం అమలు అయిందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఉపాధి హామీకి రాష్ట్ర ప్రభుత్వం రూ 2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, రూ 6 వేలు వేతనంతో పాటు వేసవి అలవెన్సులు ఇవ్వాలని, వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు కూలీలకు టెంట్లు ఏర్పాటు చేయాలని, మేట్లకు రూ 5 లు పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి కార్మికుడికి రూ 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని కోరారు. కార్మిక హక్కుల సాధన కోసం అన్ని రంగాల కార్మికులు ఏకమై ఈనెల 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మౌనిక నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: వీరపునాయని పల్లి మండలం పాయసంపల్లి గ్రామానికి చెందిన నేసే మౌనిక (18 సంవత్సరాలు) మంగళవారం మరణించడంతో ఆమె తల్లి లక్ష్మీదేవి, తండ్రి ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, చెల్లెలు స్వరూప, జేజి లక్ష్మమ్మ, పెదనాన్నలు వెంకటరమణ, రామక్రిష్ణ, మనోహర్, పెద్దమ్మలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం అందించారు. దీంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు అంధుల జీవితాల్లో చూపు ఇచ్చి సంజీవినిలా వెలుగులు ప్రసాదించే నేత్రదాన బృహత్కార్యం కోసం 9966509364 లేదా 7093204537లకు సమాచారం ఇచ్చి నేత్రదాన కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా పుట్టెడు దుఃఖంలోను నేత్ర దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష మరియు సిబ్బంది, బంధువులు, సన్నిహితులు సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

వివాహ మహోత్సవానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం లోని పరిధిలోనే నేలటూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు వివేకానంద రెడ్డి మేనకోడలు వివాహ మహోత్సవానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్, ముత్యాల రామ గోవిందరెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు బ్రహ్మంగారిమఠం, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేలటూరు సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు, బిజీ వేములరామ సుబ్బారెడ్డి, గుడిపాడు బాబు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. విందు భోజనంలో పాల్గొన్నారు.

మల్లెపల్లి చెరువులో ఐదు మంది విద్యార్థులు గల్లంతు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని మల్లెపల్లె సమీపంలోనే ఉన్న చెరువులో ఐదు మంది విద్యార్థులు సరదాగా వేతకు వెళ్లి గల్లంతయినట్టుగా సమాచారం రావడంతో గ్రామమంతా చెరువు వద్ద గాలింపు చర్యలు చేపట్టడంతో అందులో భాగంగా ఒక విద్యార్థి మృతదేహం లభ్యమైనట్టు గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న బ్రహ్మంగారిమఠం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో కలిసి గాలింపు చర్యలలో చేపడుతున్నారు. గ్రామమంతా అక్కడికి చేరుకొని ప్రాంతాలలో గాలింపు చర్యలకు చేపడుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

నేషనల్ హైవే రోడ్లకు భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

- ఆర్డిఓ, చంద్రమోహన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని జాతీయ ప్రధాన రహదారి నేషనల్ హైవే రోడ్లకు భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని రికార్డ్ ప్రకారంగా ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్లేపల్లె మూడమాల పంచాయతీలో నేషనల్ హైవే భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే న్యాయం జరిగే విధంగా చూస్తామని బద్వేల్ ఆర్డిఓ, చంద్రమోహన్ పేర్కొన్నారు. మంగళవారం నేషనల్ హైవే పనులను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. ఎన్ హెచ్, 167, బి, రికార్డ్ లో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామని అధికారులు కూడా ఆదేశాలు ఇచ్చారని త్వరలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఇప్పటికే రికార్డుల్లో పరిశీలించి వారి యొక్క వివరాలను ప్రభుత్వానికి అందించడం జరిగిందని ప్రభుత్వం స్పందించి నిధులను కేటాయిస్తాదని ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మంగారిమఠం మండలానికి నవోదయ పాఠశాలను మంజూరు చేసిందని అందులో భాగంగానే పలుగురాళ్లపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న 19 38 సర్వే నెంబర్లు ల్యాండ్ పరిశీలన చేసి చుట్టూ బౌండ్రి ఏర్పాటు చేయడం స్తంభాలను కూడా వేయడం జరుగుతుందని త్వరలో నవోదయ పాఠశాలకు శ్రీకారం చూస్తామని రికార్డును జిల్లా కలెక్టర్ దృష్టికి పంపించి జరుగుతుందన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం డిప్యూటీ తాహశీల్దార్, జాన్సన్ వి సర్వే, డిప్యూటీ తాహశీల్దార్, సాంబశివారెడ్డి నేషనల్ హైవే డిఈ, నారాయణ నాయక్, వీఆర్వోలు, ఆనంద్, నవీన్, సచివాలయం సర్వేర్, నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు కాన్పులు జరిగే విధంగా ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అవగాహన కల్పించాలని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు ప్రాంతీయ వైద్యశాల నందు ఏఎన్ఎం, ఆశలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఫిక్ పాషా మాట్లా డుతూ సుఖ వ్యాధులు మరియు కాన్పులు గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శివప్రసాద్, గర్భకోశ వైద్య నిపుణులు డాక్టర్ విజయలక్ష్మి మాట్లా డుతూ గర్భవతులకు సిజరిన్ కాన్పులను తగ్గించి సాధారణ కాసుకులను ప్రోత్సహిం చాలన్నారు. అలాగే ఏదైనా హై రిస్క్ కేసులు ఉంటే వాటిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కు రెఫర్ చేయాలన్నారు. 108వాహనాన్ని ఉప యోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు, ఎంపీహెచ్ఈఓ రామ్మో హన్, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్ రామ చంద్ర, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో అన్ని క్యాడర్ల పదోన్నతులు వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప: కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మంగళగిరి వారు రాష్ట్రంలోని నాలుగు జోన్ల రీజనల్ డైరెక్టర్లు మెడికల్ హెల్త్ సర్వీసెస్ వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు వారి జిల్లాలలో పనిచేయుచున్న అన్ని కేటగిరీల ఉద్యోగులకు వారి అర్హతలను బట్టి పదోన్నతులు ఇవ్వమని కోరడమైనది. ఈ విషయమై కడప రీజనల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ అధికారి డాక్టరు రామ గిడ్డయ్య ని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్. నాయకులు కడప జిల్లా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంబారపు ఆహరూను తన కార్యవర్గ సభ్యులతో కలిసి అన్ని క్యాడర్ల ప్రమోషన్లు ముఖ్యంగా ఎంపీహెచ్ఏ (ఎఫ్) వారికి ఎంపీహెచ్ఎస్ (ఎఫ్) గా మరియు ఎంపీహెచ్ఎస్ (ఎఫ్) గారికి పి.హెచ్.యెన్ (ఎన్టీ) గాను అలాగే ఎంపీహెచ్ఎస్ (ఎం) వారికి ఎంపీహెచ్ఈఓ గాను ప్రమోషన్లు ఇవ్వాలని కోరడము జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శివయ్య, కడప జోనల్ అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మహబూబ్ బాషా కోశాధికారి జనార్ధన్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు నాయక్ జాయింట్ సెక్రెటరీ సుధాకర్ రాజు, వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ మాధవి లత నగర అధ్యక్ష కార్యదర్శులు నాగలక్ష్మి రెడ్డి వీరేంద్రబాబు, ఇంతియాజ్, జయ రత్న, ఆర్గనైజేషన్ సెక్రెటరీ జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని చిట్వేల్ మండలం నాగవరం గ్రామపంచాయితీ పరిధిలోని వడ్డిపల్లికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త కుర్రపోతుల వేణయ్య (55) గుండె పోటుతో మృతి చెందిన విషయం,మరియు అదే మండలంలోని పోలోపల్లి గ్రామపంచాయతీలోని పత్తికుంట వారి పల్లి గ్రామానికి చెందిన ఉప్పలపాటి సుధాకర్ రాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి హుటాహుటిన నాగవరం వడ్డిపల్లి వెళ్లి వేణయ్య మృత దేహంపై, పత్తికుంటవారిపల్లికి వెళ్లి సుధాకర్ రాజు మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.మీకు మేము అండగా ఉంటాం అని వేణయ్య, సుధాకర్ రాజు కుటుంబ సభ్యులను వరలక్ష్మి ఓదార్చారు.మృతులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన పరిహారం మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వేణయ్య,సుధాకర్ రాజు మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.తెలుగుదేశంపార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు వరలక్ష్మి వెంట పాల్గొని నివాళులు అర్పించారు.

ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మే 13 వ తేదీ నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు. గత సంవత్సరం ఇదే రోజున మీరు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి, నాకు అఖండ విజయాన్ని అందించి, ప్రజా సేవకు ఒక గొప్ప అవకాశం ఇచ్చారు.మీ విలక్షణమైన తీర్పుతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఈ విజయాన్ని సాధించడానికి మీరు చూపిన ఆదరణకు, మమ్మల్ని నమ్మి ఇచ్చిన ఆమోదానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ గడిచిన సంవత్సరంలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నేను నిత్యం కృషి చేస్తున్నాను. మీరు చూపిన ప్రేమ, ఆదరణ, విశ్వాసం తనకు శక్తిని ఇచ్చాయి. ప్రజల కోసమే పని చేయాలి అన్న అభిమానం నాకు ప్రతి రోజూ ప్రేరణగా మారింది.ఈరోజు, మన ప్రజాస్వామిక విజయానికి గుర్తుగా, నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు చూపిన ఆశీర్వాదం ఎల్లప్పుడూ నా మీద ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

వైభవంగా ముగిసిన నల్ల గంగమ్మ జాతర

విశాలాంధ్ర-సంబేపల్లె: దేవరాయ నల్ల గంగమ్మ జాతర సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుబడులను తీర్చుకోవడంతో జాతర ముగిసింది. సోమవారం రాత్రి ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల కాలక్షేపం కొరకు ఆర్కెస్ట్రా కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాతలు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. భక్తుల కోలాహాల మధ్య అమ్మవారి జాతర అట్టహాసంగా ముగిసింది.

సైనికులకు దైవబలం మెండుగా ఉండాలి

వీరమరణం పొందిన సైనికుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు సైనికులకు దైవ బలం, వీర మరణం పొందిన సైనికులకు ఆత్మ శాంతి కలగాలని షష్ఠ షణ్ముఖ క్షేత్రాలలో పూజలు చేయాలని సూచించడంతో రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ సారధ్యంలో షష్ట షణ్ముఖ క్షేత్రాలలో ఒకటైన తమిళనాడులోని మధురై జిల్లాలోని పలమధిర చోళయ్ దేవాలయంలో సీనియర్ నాయకులు గడికుల రమణ తో పాటు జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం, దేశ క్షేమం కొరకు పాటుపడే వ్యక్తులలో మొదటిగా నరేంద్ర మోడీ అయితే రెండో వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. పవన్ కళ్యాణ్ గ్రామీణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపడుతూనే స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇంతవరకు సాధించినటువంటి అభివృద్ధి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి అనంతరం గ్రామాలు పట్టుకొమ్మలుగా మారాయి అన్నారు. అనంతరం ఇటీవల మరణించిన మురళి నాయక్ తో పాటు అమరులైన సైనికులకు జోహార్ అంటూ నినాదాలు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేనకులు గోపి, సిద్దు, ఉంగరాల విజయ , కమలాపురం రాము, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఎన్సీసి యూనిట్,

అగ్నిమాపక భద్రతా అవగాహనా కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) లోని నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యూనిట్ వారు క్యాంపస్‌లో అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. కార్యక్రమం లో కళాశాల లోని విద్యార్థులు మరియు సిబ్బందికి అవసరమైన అగ్ని నివారణ పద్ధతులు మరియు అత్యవసర ప్రతిస్పందన విధానాల గురించి అవగాహన కల్పించారు. స్థానిక అగ్నిమాపక శాఖ సహకారంతో ఈ సెషన్ నిర్వహించబడింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. దీని అధికారులు అగ్నిమాపక యంత్రాల సరైన ఉపయోగం, తరలింపు ప్రోటోకాల్‌లు మరియు అగ్ని సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో మొదటి ప్రతిస్పందన చర్యలతో సహా వివిధ అగ్నిమాపక భద్రతా చర్యలను ప్రదర్శించారు. ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు ఆచరణాత్మక శిక్షణ అందించబడ్డాయి అని ప్రిన్సిపాల్ యువరాజ్ అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ విపత్తు సంసిద్ధత యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. క్యాంపస్ భద్రతను ప్రోత్సహించడానికి చురుకైన చర్యలు తీసుకున్నందుకు యెన్.సి.సి క్యాడెట్‌లను ప్రశంసించారు. యెన్.సి.సి ఆఫీసర్ లెఫ్టినెంట్ నవీన్ కుమార్ మరియు క్యాడెట్లు, ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో అప్రమత్తంగా మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది మరియు 150 మందికి పైగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. భద్రత, క్రమశిక్షణ మరియు పౌర బాధ్యత సంస్కృతిని పెంపొందించడంలో విద్యా సంస్థల పాత్ర ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇటువంటి ప్రభావవంతమైన శిక్షణా కార్యక్రమాలు మరియు సహకారాల ద్వారా మిట్స్ విద్యార్థుల సంక్షేమం మరియు భద్రత పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది అని ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సెక్యూరిటీ సిబంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ గారూ....

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేట అనూష వాటర్ ప్లాంట్ దగ్గర నివాసము ఉన్న నా పేరు సాయి తేజస్వి నా భర్త నాగభూషణ తేజ వాటర్ ప్లాంట్‌లో గత ఎనిమిది సంవత్సరాల నుండి నా భర్త జీవనోపాధి కోసం డ్రైవర్గా పని చేస్తున్నాడు.తాను, భర్త కలిసి కడపకు వెళ్లామని, నా భర్త పనికిరాలేదన్న ఉద్దేశంతో నా భర్త ఎడమ చెయ్యి హెడ్ కానిస్టేబుల్ మోహన్ రాజు విరగొట్టాడు. రాడ్ తీసుకొని మళ్లీ కొట్టబోతుండగా నా భర్త పరిగెత్తుకుంటూ వెళ్లిపోయాడు. నన్ను నువ్వు పెద్ద పతివ్రతవులే అని దుర్భాషలాడి రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందానికి ఫిర్యాదు వెనక్కి తీసుకోకపోతే నా భర్తను నన్ను చంపుతామని బెదిరిస్తున్నాడు. మేము నివాసం ఉన్న ఇంటిని తాళం వేసి మమ్మల్ని బయటికి పంపించేశాడు. నా భర్తకు సంబంధించిన పాస్పోర్ట్, లైసెన్స్, ఆధార్ కార్డు, చెయ్యి విరిగిపోయిన ఎక్స్‌రే తీసుకొని మమ్మల్ని బెదిరిస్తున్నాడు. డాక్టర్లు చెయ్యి ఆపరేషన్ చేయాలని చెప్పినా ఫస్ట్ మీరు పిండి కట్టు కట్టండి అని పోలీస్ అన్న బలముతో ఇలాంటివన్నీ చేస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఆడవారని చూడకుండా చెయ్యి పట్టుకొని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ దయవుంచి మాకు న్యాయం చేయగలరని బాధితులు కోరుతున్నారు.

కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠ రావుపేటలో ఉపాధి పనులు చేస్తున్న 380 మంది కూలీలకు మంగళవారం ఎండలు అధికంగా ఉండడంతో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి నీలకంఠరావు పేట గ్రామ ఉప సర్పంచ్ ఎస్ మహబూబ్ బాషామజ్జిగ ప్యాకెటలు పంపిణీ చేశారు కూలీలు ఉప సర్పంచ్ మహబూబాషాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జనసేన జెండా ధ్వంసం చేసిన వారిని

శిక్షించాలి

విశాలాంధ్ర-మదనపల్లె: ఇటీవలి కొండామర్రిపల్లి పంచాయతి లో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన జెండాను గుర్తు తెలియని తొలగించడం పై జనసేన నాయకుడు మైఫోర్స్ మహేష్ మండి పడ్డారు. జనసేన జెండా ధ్వంసం చేసిన చోట జనసేన కార్యకర్తలతో నిరసన వ్యక్తం చేసి అనంతరం మదనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో నిందితులను గుర్తించి శిక్షించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మై ఫోర్స్ మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీకి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక జనసేన జెండా తొలగించి దిమ్మెను ధ్వంసం చేయాలని ప్రయత్నించారని తెలిపారు. డిప్యూటి సీయం పవన్ కళ్యాణ్ దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణ గిట్టక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఇలాంటివి మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భవ్య కిషోర్, మాలతి రమేష్, అమర నారాయణ పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషాభివృద్ధికి

అందరం కలిసి పని చేద్దాం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: రాష్ట్రంలో ఉర్దూ బాషాభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జావాదహుస్సేన్ అన్నారు. మంగళవారం ఛల లైబ్రరరీ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉర్దూ అకాడమి గ్రంథాలయం ఆధ్వర్యంలో ఉర్దూ బాషాభిమానులు, ఉర్దూ ఆకాడమీ ఉద్యోగులు, యువత ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మైనార్టీలు ఉర్దూ ఆకాడమి గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని, ఉర్దూ బాషపై పాఠక ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ తెదేపా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్బాషా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ పాఠశాలల్లో మౌళిక వసతులతో పాటు ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలుగు రాష్ట్రాల్లో ఉర్దూ బాషా రెండో అధికార బాషగా కొనసాగుతుందని గుర్తు చేశారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు చాను మాట్లాడుతూ దేశంలో ఇతర బాషలతో పాటు ఉర్దూకు విడదీయరాని సంబంధం ఉందన్నారు. ఉర్దూ గ్రంధాలయాన్ని ఎక్కువ మంది సందర్శించి పుస్తకాలను చదవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు కొవైట్బాబు, సాధిక్, హనీఫ్, అశర్, మహమ్మద్లీ, మొహమ్మద్ సయ్యద్, సుఫియాన్, యూసుఫ్, జావీద్, బాషాభిమానులు, ఉర్దూ ఆకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కిషోర బాలికలు మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-రామాపురం : కిషోర్ బాలికలు మహిళ హక్కులు చట్టాలపై అవగా హన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత రెడ్డి పద్మజ హుస్సేనమ్మలు అన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టర్ లోని పో త్తుకూరు పల్లెలో సూపర్వైజర్ సుజాత రెడ్డి గువ్వల చెరువు క్లస్టర్ లోని సుగాలి బిడికిలో పద్మజ రామాపురం క్లస్టర్ బీసీ కాలనీలో హుస్సేనమ్మల ఆధ్వర్యంలో కిశోర వికాసం పై కిశోర్ సమ్మర్ క్యాంపు పై బాలికలకు అవగాహన కల్పించారు. 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఫోక్సోచట్టాల పై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం కిషోర్ వికాసం పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో 14 నుండి 18 మధ్య వయసుగల బాలికలు కిషోర్ బాలికలు వికాసం పై మహిళా హక్కులు చట్టాలు రక్తహీనత ఆరోగ్యపరమైన సమస్యలపై ఎలాంటి పౌష్టికా ఆహారం తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు .ఇప్పటికి గ్రామాలలో బాల్యవివాహాలు చేస్తున్నారని వీటిపై అవగాహన కలిగి ఉండాలని ఆడపిల్లలు తమ భవిష్యత్తుపై లక్ష్యాలను నిర్ణయించుకొని ముందు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రజిని అంగన్వాడి కార్యకర్త మహిళా పోలీసు రాణి ఏఎన్ఎం నాగవేణి ఆశ వర్కర్లు కిషోరబాలికలు పాల్గొన్నారు

టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ధరలు తగ్గినా రైతుల నడ్డివిరుస్తున్న జాక్‌పాట్, 10 శాతం కమీషన్ -టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ ఆవేదన

విశాలాంధ్ర-మదనపల్లె:- ఆసియాలోనే అతి పెద్ద టమోటా మార్కెట్ అయిన మదనపల్లిలో టమోటా రైతుల దుస్థితి దయనీయంగా ఉందని, ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మార్కెట్ యార్డులో రైతులను మోసం చేస్తున్న జాక్ పాట్, అధిక కమీషన్ పైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా జోక్యం చేసుకుని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నిమ్మనపల్లి సర్కిల్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టమోటా రైతుల దుస్థితిపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్‌జే వెంకటేష్ మాట్లాడుతూ టమోటా పంట సాగుకు మదనపల్లి, పుంగనూరు, పలమనేరు, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాలు అనుకూలం అన్నారు. గతంలో రైతులు మాత్రమే టమోటా సాగు చేస్తుండగా ప్రస్తుతం వ్యాపారులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీయర్లు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారని వివరించారు. గతంలో కంటే సాగు విస్తీర్ణం మూడు, నాలుగు రెట్లు పెరిగి ఉత్పత్తి అధికమై ధరలు తగ్గిపోవడం జరిగిందన్నారు. మంగళవారం మదనపల్లి టమోటా మార్కెట్లో 30 కేజీల టమోటా బాక్స్ కేవలం వంద రూపాయలు మాత్రమే పలికిందని వివరించారు. 118 బాక్సుల టమోటాలకు జాక్ పాట్ పోను 99 బాక్సులకు ధర కట్టడం, ఇందులో 10 శాతం కమీషన్, కూలీలు, క్రేట్లు ఇలా రైతులు దోపిడీకి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారి వ్యవస్థ కారణంగా రైతాంగం పూర్తి స్థాయిలో నష్టపోతున్నారని, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా జోక్యం చేసుకుని జాక్ పాట్, 10 శాతం కమీషన్ తొలగించాలని విజ్ఞప్తి చేశారు. టమోటా మార్కెట్ యార్డులో కొంత మంది వ్యాపారులు రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ 10 శాతం కమీషన్ రద్దు చేసి 4 శాతం మాత్రమే తీసుకోవాలన్నారు. టమోటా ధరలు పూర్తిగా పడిపోయిన పరిస్థితిలో ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతుల నుండి కొనుగోలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. టమోటా మార్కెట్ పాలక వర్గం లేకపోవడం కూడా రైతుల ఇబ్బందులకు దారి తీస్తోందని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతు పక్షాన నిలబడే వ్యక్తికి, రైతుకు పాలక మండలి చైర్మన్ గా నియమించాలని కోరారు.

ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం

ఆన్లైన్ నమోదు గడువును తిరిగి పొడిగించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్ నమోదు గడువు మే 10వ తేదీన ముగిసినందున మరలా తిరిగి పొడిగించాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కానగల మునేయ్య జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానియేల్ లు మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దళిత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాల మంజూరు కోసం ప్రకటన చేయడం జరిగిందని ఆన్లైన్లో సర్వర్ అంతరాయం కలిగింది. వీటన్నింటికి కారణంగా ప్రస్తుతం ప్రకటించిన సమయం సరిపోక జిల్లా వ్యాప్తంగా చాలా మంది లబ్ధిదారులు ఆన్లైన్ నమోదు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురై అప్లై చేయలేకపోయారన్నారు. సకాలంలో లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు నోచుకోలేక నష్టపోయే ప్రమాదం ఉందని వారు వాపోయారు. సబ్సిడీ రుణాల ఆన్లైన్ నమోదు గడువును పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

కరెంటు చార్జీలు పెంచి

ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజల నడ్డి విరుస్తుందని కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు సమన్వయ కర్త సింగం శివ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అధికంగా కరెంటు బిల్లులను వేసి ప్రభుత్వం ప్రజల నుండి వసూలు చేస్తున్నదని చెప్పారు. రకరకాల పేర్లతో కరెంటు బిల్లుల్లో ఫీజులను వసూలు చేయడం దుర్మార్గమని చెప్పారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి నాయకులు విద్యుత్తు చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలను పెంచడం జరిగిందని చెప్పారు. విద్యుత్ చార్జీలను చూస్తేనే ప్రజలకు షాక్ కొట్టుతున్నదని అన్నారు. రకరకాల పేర్లతో వేస్తున్న విద్యుత్తు చార్జీలను తొలగించి ప్రజలకు ఆర్థిక భారం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజల పై ఎక్కువగా కరెంటు భారం పడుతున్నదని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నేరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

నేరాలపై సమీక్ష

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణం లోని బద్వేలు రూరల్ కార్యాలయం లో మంగళవారం మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్, బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్, అట్లూరు,బి.కోడూరు ,పోరుమామిళ్ల , కలసపాడు, కాశినాయన పోలీస్ స్టేషన్ అధికారులకు, క్రైమ్ మీటింగ్ నిర్వహించి డీఎస్పీ కేసుల స్థితిగతులపై ఇటీవల జరిగిన ముఖ్యమైన క్రైమ్ కేసులపై సమీక్ష సమావేశంనిర్వహించారు. ఇటీవల చోటుచేసుకున్న ఘటనలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. పెరుగుతున్న చోరీలు, దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, పోలీస్ స్టేషన్ల పనితీరుపై సమీక్ష, ప్రజలతో సంబంధాలు మెరుగుపర్చేందుకు కమ్యూనిటీ పోలిసింగ్ పెంపుదల.గురించి, అధికారులు,సిబ్బంది నేర నిరోధానికి చురుకైన విధంగా పనిచేయాలని సిబ్బందికి సూచనలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ సిఐ నాగభూషణం పట్టణ సిఐ రాజు గోపాల్ ఎస్ఐలు సత్యనారాయణ శ్రీకాంత్ జయరామిరెడ్డి ఆయా మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

పవిత్ర హజ్ యాత్ర క్షేమంగా సాగాలి

విశాలాంధ్ర-మదనపల్లె: రాయలసీమ జిల్లాల నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్తున్న తోటి ముస్లిం యాత్ర సుఖ, సంతోషాలతో సాగాలని, క్షేమంగా తిరిగి రావాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆకాంక్షించారు. రాయలసీమ జిల్లాల నుండి హజ్ యాత్రకు వెళ్తున్న వారికి బెంగళూరు హజ్ భవనంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. కర్ణాటక హజ్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి దగ్గర వుండి ఏర్పాట్లు పరిశీలించిన పఠాన్ ఖాదర్ ఖాన్ హజ్ యాత్రకు వెళ్ళే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల ప్రత్యేక సలహాదారుల ఏంఏ.షరీఫ్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా లతో కలిసి రాష్ట్ర హజ్ కమిటి సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ స్కానింగ్, బ్యాగ్ ప్యాకింగ్, లోడింగ్, ట్యాగింగ్, రూమ్ అలాట్‌మెంట్, ఫుడ్ టోకెన్స్ ఇలా అన్ని విధాల సౌకర్యాలను దగ్గర వుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి నాయకులు, సామాజికవేత్త సోహెల్ బాషా, సాజిద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

సిబిఎస్ఇ ఫలితాలలో విజ్ డమ్ ప్రభంజనం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం గుండాలపల్లి సమీపంలోని విజ్ డమ్ సిబిఎస్ఇ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు 2025 సిబిఎస్ఇ పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.జి సాయిశశిధర్ రెడ్డి 500 మార్కులకు గాను 450,వి ప్రియాంక 500/440, ఎం మన్వేంద్ర 500/429, మార్కులు సాధించి విజేతలుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను విజ్ డమ్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ టి ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ టి ప్రియాంక, అడ్మిన్ డైరెక్టర్ టి మదన్ మోహన్ హృదయ పూర్వకంగా అభినందించారు.ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధనలో విజ్ డమ్ కు ఎదురు లేదని విద్యార్థులు నిరూపించారు.

కొత్తపురమ్మను సేవలో టిడిపి బీసీ ఏకిరి రాష్ట్ర కన్వీనర్

విశాలాంధ్ర-సంబేపల్లె: దుద్యాల గ్రామం కొత్తపురమ్మ ఆలయ సన్నిధిలో మంగళవారం టిడిపి బీసీ సాధికారిక సమితి పాల ఏకిరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు(గుట్ట బాబు) అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దుద్యాల గ్రామం నందు వెలసిన శ్రీశ్రీ శ్రీ కొత్తపురమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలనిఆకాంక్షించారు. అభిమాని దుద్యాలకు చెందిన చెన్నూరు నాగేశ్వర ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఆలయ సభ్యులు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, నాగేందర్ రెడ్డి, తాతిరెడ్డి విశ్వనాథరెడ్డి, పూజారి సాంబయ్య, చెన్నూరు నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

మహిళా నాయకురాలికి జగన్ పరామర్శ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : వైఎస్ఆర్సిపి సీనియర్ మహిళా నాయకురాలు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సహకార సమస్త చైర్ పర్సన్ శ్రీమతి కృష్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో చేరి కోలుకొని హైదరాబాదులోని తన కుమారుని ఇంటికి వచ్చిన కృష్ణమ్మ గారిని మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఫోన్ ద్వారా కృష్ణమ్మ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ బలమైన ఆహారాన్ని తీసుకొని త్వరగా కోలుకోవాలని మరియు అవ్వను జాగ్రత్తగా చూసుకోండి అని వీలు చూసుకుని మిమ్మల్ని కలుస్తాను అని చెప్పడం జరిగింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు శిక్ష

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబరు 166 లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముద్దాయి అయినా పెద్దమడియం మహమ్మద్ బషీర్ అహమ్మద్ కి మైదుకూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు 2000 రూపాయలు జరిమానా మరియు ఏడు రోజులు శిక్ష విధించడం అయినది.

గెస్ట్ హౌస్ లో ప్రజా దర్బార్

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రివర్యులు వివరించారు. ఈ సమస్యలను ఓపికగా విన్న మంత్రి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో నీటి సమస్య ఉన్న గ్రామాల వివరాలను తమకు తెలియజేయాలని కూడా ప్రజలకు తెలిపారు. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు.

దొంగతనాలలో.. నయా ట్రెండ్

విశాలాంధ్ర-కొండాపురం: రైతులు రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఆరు కాలం శ్రమించి పండించిన పంటలను దోచుకెళ్లి దొంగలు నయా ట్రెండ్ సృష్టించారు. దొంగలు ఇళ్లలో నగదు, బంగారం, వెండి వంటి విలువైన వస్తువులతో పాటు ద్విచక్ర వాహనాలు మరియు దేవాలయాలలో విలువైన వస్తువులు దోచుకెళ్లేవారు. కానీ దొంగలు ట్రెండ్ మార్చి పండ్ల తోటలపై దొంగతనాలకు పాల్పడడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా లావనూరు గ్రామానికి చెందిన రైతు ఉమామహేశ్వర రెడ్డికి చెందిన చీని తోటలో చేతికొచ్చిన సుమారు 16 టన్నుల చీని పండ్లను రాత్రివేళల్లో అపహరించారు. దీనివల్ల సుమారు 3 లక్షల రూపాయలు నష్టం వాటిల్లడంతో రైతు లబోదిబోమని విలపిస్తున్నారు. అంతే కాకుండా పక్క తోటల్లో కూడా దొంగతనాలు జరిగినట్లు సమాచారం. ఇలా దొంగలు పండిన పంటలను దొంగతనం చేస్తే ఇక రైతుల పరిస్థితి ఏంటని వారు ఆందోళన చెందుతున్నారు. కొండాపురం పోలీసులు ఈ విషయం పై విచారణ చేపట్టారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పలమనేరు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20 తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. అందులో భాగంగా పట్టణంలోని యుటీఎఫ్ కార్యాలయం నందు కార్మిక సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... లేబర్ కోడ్స్ రద్దుచేసి కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్తంగా జరుగు సమ్మె ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వి ఆర్ జ్యోతి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి యోగేష్ తదితరులు పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా గంగ జాతర

భక్తులను అలరించిన విశేష అలంకరణ

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు: మండల వ్యాప్తంగా గంగ జాతర వేడుకలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో మంగళవారం ప్రజలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయంలో నిర్వాహకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీ కుమార్, గ్రామస్తుల ఆధ్వర్యంలో గంగమ్మ ప్రతిమ ను అవిష్కరించి అంబళ్లు పొంగళ్లతో నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి అలంకరణలో ప్రత్యేక వేషధారణలో పంబల వాయిద్యాలతో ప్రదర్శన కార్యక్రమం భక్తులను అలరించింది. అనంతరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏకాంబరం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి, పట్టాభిరెడ్డి, రఘునాథరెడ్డి, మదన్, గ్రామస్తులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

లక్షలాది మంది ఆధారపడిన

బైక్ మెకానిక్స్ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

బైక్ మెకానిక్స్ సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి -మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రంలో లక్షలాది మంది ఆదారపడిన బైక్ మెకానిక్స్ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బైక్ మెకానిక్స్ సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. మంగళవారం బి.కొత్తకోటలో టూ వీలర్ మెకానిక్స్ యూనియన్ ఏర్పాటు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ జిల్లా లేదా పార్లమెంటు ని యూనిట్ గా తీసుకొని బైక్ రిపేర్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని,బిఎస్ 5,బిఎస్ 6 ఇంజన్ల నైపుణ్యం శిక్షణ ఇవ్వాలని కోరారు. నూతన టెక్నాలజీ తగ్గట్లుగా ప్రభుత్వం అదునూతన పనిముట్లు అందించాలని కోరారు. చంద్రన్న బీమా బైక్ మెకానిక్స్ కు అమలు చేయాలని, ప్రతి మెకానిక్స్ కు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. అర్హులైన ప్రతి టూ వీలర్ మెకానిక్స్ కు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెకానిక్స్ అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని మెకానిక్స్ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కారానికి ఏఐటీయూసీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన టూ వీలర్ మెకానిక్స్ యూనియన్ కమిటీ ఎన్నుకున్నారు .బి.కొత్తకోట మండలం టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం గౌరవాధ్యక్షులు సలీం భాషా , అధ్యక్షుడు ఎస్.మాలిక్, ఉపాధ్యక్షుడు కె.ధన, కె.వెంకటేష్,యం.రెహమాన్,ఎస్.సలీం, ప్రధాన కార్యదర్శి రహంతుల్లా ఖాన్ సహాయ కార్యదర్శులు మోదీన్, సలీం భాషా , కోశాధికారి అమీర్ భాషా 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున టూ వీలర్ మెకానిక్స్ పాల్గొన్నారు.

200కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

- రానున్న 30 నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం
- ప్రతిపక్ష వైసిపి పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవు
- ఎన్డీఏ కూటమి నాయకులు గోన పురుషోత్తం రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: 200కోట్ల రూపాయలతో జమ్మలమడుగు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి సారథ్యంలో కేవలం 11నెల వ్యవధిలోనే పూర్తి చేశామని ఎన్డీఏ కూటమి నాయకులు గోన పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీలో 28 కోట్లతో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పనులను పూర్తి చేశామన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న శివారెడ్డి కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. జమ్మలమడుగు పట్టణంలో నిర్మిస్తున్న రోడ్లు 30 సంవత్సరాల పాటు చెక్కుచెదరవన్నారు. వైకాపా ప్రభుత్వంలో నిర్మించిన రోడ్లు మూడు రోజులకే అధ్వానంగా మారాయని విమర్శించారు. రానున్న 30 నెలల్లో జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉన్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తామన్నారు. జమ్మలమడుగు ప్రజలు, నాయకులు, మేధావులతో కలిసి 100మందితో అభివృద్ధి కమిటీ త్వరలో వేస్తున్నామన్నారు. ఈ కమిటీ సిఫారసులతో జమ్మలమడుగు రూపురేఖలను మారుస్తామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎన్డీఏ కూటమి పై విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అలా కాకుండా అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యాత్ నాగేశ్వరరెడ్డి, కౌన్సిలర్ బాణ శివలింగారెడ్డి, కృష్ణారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16 న పుత్తూరు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర- పుత్తూరు :రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సీడాప్, డి ఆర్ డి ఎ సంయుక్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో ఈనెల 16వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 1 ఎం 1బి, 15 బహుళ జాతీయ సంస్థలు పాల్గొన్నాయని, వీటికి ఎస్ఎస్సి, ఐటిఐ, ఇంటర్మీడియట్, ఫార్మసీ, డిగ్రీ, బీటెక్ చదివిన వాళ్లు అర్హులు అన్నారు. అలాగే వయసు 18 సంవత్సరాల నుండి 30 లోపు ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు. మరిన్ని వివరాల కోసం ఎస్ రసూల్ 6300954441, కిషోర్ 6304330520 నంబర్ కు సంప్రదించాలన్నారు.

ఆరెమ్మ తల్లి సేవలో గాలివీటి

విశాలాంధ్ర-సండుపల్లె: మండలంలో ఆరెమ్మ తల్లి తిరుణాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ధర్మకర్తలు ఆహ్వానం మేరకు తిరుణాల మహోత్సవంలో రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు జిల్లా వ్యవసాయ విభాగాల అధ్యక్షులు ఆరెం రెడ్డి, వైఎస్ఆర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అజంతమ్మ, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిగుట్ల అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ తాటిగుట్ల నాగిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పర్యవేక్షణ

మెరుగైన చికిత్స సేవలు అందేట్లు చర్యలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : విజయవాడ నుంచి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరి కృష్ణబాబు, తిరుపతి నుండి కమీషనర్ వీరపాండియన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల రీజనల్ డైరెక్టర్స్, వైద్య ఆరోగ్యశాఖఅధికారులు, డిసి హెచ్ఎస్ లతో వర్చువల్ సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగే అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పర్యవేక్షణ జరపాలన్నారు. అలాగే ప్రజలకు నివారణకు మెరుగైన చికిత్స సేవలు సమగ్రంగా అందేట్లు చర్యలు తీసుకోవాలన్నారు. పిహెచ్సి లలో ప్రసవాలు పెంచాలని అలాగే ఎన్సిడి సిడి సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. మాతా శిశు మరణాలను నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. ఉద్యోగులు అందరూ కూడా ఎఫ్ఆర్ఎస్ విధిగా పాటించాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుంటాయని తెలిపారు. జిల్లా లోని ఇతర కార్యక్రమాలు అధికారులు (డిఎల్ఎటిఓ, డిఐఓ, తదితరులు) అందరికి కూడా సూచనలు ఇస్తూ కార్యక్రమాలు అన్ని కూడా తీవ్రస్థాయిలో జరిగేట్లు చూడాలన్నారు. ఇతర శాఖలతో సమన్వయంగా చేసుకుంటూ కార్యక్రమాలు సక్రమంగా జరిగేట్లు చూడాలని ఆదేశించారు.

పేదవానికి అండగా చింతచిగురు



విశాలాంధ్ర-రామాపురం: పేదవాడు బతు కుల్లో ఆర్థిక ఇబ్బందులను తొలగిస్తూ పేద వానికి అండగా చింతచిగురు నిలుస్తువుంది. మండలంలోని పాత రామాపురం కన్నపు వాండ్లపల్లి కశిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని వడ్డేపల్లి సుగాలి బిడికి సూర్య నారాయణ పురం కొత్త రోడ్డు నారాయణపురం గ్రామాల పేద ప్రజలు మే జూన్ నెలలో చిగురించే చింతాకు పేదవాడీ ఆర్థిక అవసరాలను తీర్చ గలుగుతుంది 40వ జాతీయ రహదారి లక్కిరెడ్డిపల్లి రామాపురం రహదారికి ఇరు వైపులా ఉన్న చింత చెట్ల చింతచిగురును ఉదయం సాయంత్రం వేళల్లో మహిళలు పిల్లలు యువకులు చింతచిగురును తెచ్చుకొని మరుసటి రోజు కడప రాయచోటి ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్ముకుంటూ ఉంటారు ఈ రెండు నెలల్లో కుటుంబానికి10 వేల రూపాయలు వరకు ఆదాయం వస్తుంటుందని వారు తెలిపారు ఎండల కాలంలో పేదవాడు డబ్బులకు ఇబ్బంది లేకుండా ఆసరాగా చింతచిగురు ఉంటుందని వారు తెలిపారు. 20, 30 సంవత్సరాల నుండి తన కుటుంబాలు మే జూన్ నెలలో చింతచిగురును పట్టణాలకు తీసుకెళ్లే అమ్ముకొని జీవనం సాగిస్తామని పేర్కొన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. వైశాఖ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బండలాగుడు పోటీలకు విచ్చేసిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజేతలకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.

వీధి వ్యాపారుల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వివిధ వ్యాపారులను గుర్తించేందుకు వీధి వ్యాపారుల కమిటీని ఏర్పాటు చేసినట్లు కమిషనరు రాముడు తెలిపారు. ఆ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ మంగళవారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు వ్యాపారులను గుర్తించేందుకు సర్వే ఉంటుందన్నారు. మెప్మా సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీ, వెల్ఫేర్ సెక్రటరీ, ఆర్పీలు బృందాలుగా ఏర్పాటు చేశారు. సర్వే సిబ్బందికి వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ సి ఎం ఎం హరి, సిఓలు రామాంజనేయులు నాగలక్ష్మి, వెల్ఫేర్ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రతిభ చూపే క్రీడాకారులకు ప్రోత్సహం

విశాలాంధ్ర-వీరబల్లి: ప్రతిభ చూపే జూనియర్ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారం రోజులు పాటు క్రికెట్ క్రీడాభిమాని వసీమ్ అక్రమ్ శిక్షణతో పాటు ఆటలో మెలుకువలు నేర్పించడం అభినందనీయమని విఆర్డియెస్ సురేంద్రా రెడ్డి, కుమార్ స్వామి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత వారం రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు జూనియర్ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహం అందించేందుకు సీనియర్ క్రీడాకారుడు వసీమ్ అక్రమ్ ముందుకు వచ్చి ప్రతి క్రీడాకారునికి మెడల్ వేసి అభినందించడం క్రీడాకారులకు పోటీతత్వం ఏర్పడుతుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3శాతం రిజర్వేషన్ అందిస్తున్నదని తెలిపారు. వీరబల్లి మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేసేల రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ నెట్ మస్తాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- కార్మిక సంఘాలు పిలుపు

విశాలాంధ్ర-రాజంపేట: కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు మంగళవారం రాజంపేట ఏఐటియుసి నియోజవర్గం ఆధ్వర్యంలో కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఈ సికిందర్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, ఏఐటీయూసీ రాజంపేట గౌరవ అధ్యక్షులు కాటంశెట్టి వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం రాజంపేట ఏఐటీయూసీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 20వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కన్నా ఆపాల,ని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్దరించాలని, ఆటో, హమాలి కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెను ఉధృతం చేసి తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ రమణ, సురేష్, పెంచలయ్య, శివ, సుమన్, అంకయ్య, నర్సింహులు, మహేష్, సాయి, బాబ్జాన్, చందు, సుబ్బరాయుడు, నాయక్, మనోహర్, టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మరియు సివిల్ సప్లై హమాలి యూనియన్ రాఘవ, టైల్స్ వర్కర్స్ యూనియన్ జమాల్, బజారి హమాలి యూనియన్ రమేష్, ఆంజనేయులు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ముగిసిన స్వామివారి బ్రహ్మోత్సవం



విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ నియోజకవర్గంలో గోపవరం మండలం వల్లెరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు స్వామి వారికి వసంతోత్సవ కార్యక్రమం పూలంగి సేవ కార్యక్రమం నిర్వహించడం జరి గినది, పూలంగి సేవ కైంకర్యం గుర్రంపాటి రమణారెడ్డి ,తదుపరి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది,అన్నదాన కైంకర్యం నిర్వహించిన వారు గుర్రంపాటి వెంగల్ రెడ్డి తదుపరి బండ లాగు పోటీలు నిర్వహించడం జరిగినది మొదటి బహుమతి 50116 పొద్దుటూరు పట్టణానికి చెందిన మార్తల వెంకట సుబ్బారెడ్డి ఎద్దు, లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రెండవ బహుమతి 30116, వేంపల్లి పసుపులేటి రమణయ్య మూడవ బహుమతి 20116 నాల్గవ పోతిరెడ్డి పల్లె సుబ్బారెడ్డి 10116 ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు వల్లెరవారి పల్లె గ్రామ ప్రజలు యూత్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-సుండుపల్లె: క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం తో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుందని మానవతా మండల కన్వీనర్ మిన్నమరెడ్డి గంగిరెడ్డి తెలిపారు. మంగళవారం మిన్నమరెడ్డి శివారెడ్డి జ్ఞాపకార్థం జరుగుతున్న టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన గబ్బర్ సింగ్ (వడ్డిపల్లి) జట్టుకు కప్పుతోపాటు రూ.40 వేలు, రన్నర్స్ జట్టు సూపర్ కింగ్స్ జట్టుకు రూ.20 వేలు నగదు కప్పును అందజేశారు. ప్రశాంత వాతావరణంలో 13 రోజులు పాటు క్రికెట్ ను ఆస్వాదించడం క్రీడా స్ఫూర్తికి పూర్తికి నిదర్శనం అని కొనియాడారు. మండల స్థాయిలో టోర్నమెంట్లు నిర్వహించడం వలన మారుమూలన ఉన్న నిరాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. మొదట టాస్ గెలిచిన సూపర్ కింగ్స్ జట్టు 16.5 ఓవర్లకు 134 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్ చేసిన గబ్బర్ సింగ్ (వడ్డిపల్లి) జట్టు 8 వికెట్లు కోల్పోయి 19.3 బంతుల్లో 135 పరుగులు చేసి గెలుపొందారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా శేషాద్రి నాయుడు, మ్యాన్ ఆఫ్ ది సీరియస్ గా అశోక్ ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు హరికుమార్, రెడ్డయ్య రాజు, వంటేరు రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతపై అవగాహన ర్యాలీ

- చాంపియన్ రైతులకు సన్మానం

విశాలాంధ్ర-వేముల: వేముల మండలం స్థానిక వేముల కొత్తపల్లి వేముల గ్రామాలలో డ్వాక్రా మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయ రైతుల ఖరీఫ్ పంట కాలం ప్రణాళిక అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ పి ఎం డి ఎస్ విధానంలో భూమిని సహజసిద్ధంగా సారవంతం చేయవచ్చని, జీవన ఎరువులు వాడటం ద్వారా రసాయనిక ఎరువుల ఖర్చు తగ్గి రైతులకు పెట్టుబడి తగ్గుతుందని సూచించారు. పాడి పశువులు,పంటలను అనుసంధానం చేయడం ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానాలను విస్తృత ముగా అమలు చేయడం, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను ప్రోత్సహించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రుణాలు అనుసంధానం చేయడానికి అవకాశం ఉందని సూచించారు. డ్వాక్రా మహిళలు ఇంటి ఆవరణలో పెరటి తోటలు పెంచడం ద్వారా పౌష్టిక ఆహారం, పురుగు మందులు వాడని కూరగాయలు లభిస్తాయి అన్నారు.ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జిలు వెంకటేష్, అంజన్ రెడ్డి, రామ మోహన్ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేయుటకు ఐ సి ఆర్ పి లు డ్వాక్రా సంఘాలతో కలిసి పని చేస్తారని ప్రకృతి వ్యవసాయ విధానాలలో మోడల్ తయారు చేయుటకు కృషి చేస్తారని తెలిపారు. పంటలను ప్రకృతి వ్యవసాయంసాగు చేస్తూ విశేష కృషి చేస్తున్న ఛాంపియన్ రైతులను మల్లారెడ్డి గోపాల్ రెడ్డి చందా రమణారెడ్డి, సోమేశ్వర్ రెడ్డి రమణారెడ్డి తదితరులను దృస్సాలువ పూలమాలలతో సత్కరించారు. తదనంతరం ఏపీఎం చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు 10రకాల కూరగాయలు విత్తనాలు పాకెట్స్ కిచెన్ గార్డెన్ కిట్స్ ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లు జ్యోతి, నాగేశ్వరి గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లు పవన్ కుమార్, భవాని, కుమారి, లత గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అశ్విని కార్యదర్శి ప్రవల్లిక కోశాధికారి తులసమ్మ డ్వాక్రా లీడర్లు ప్రకృతి వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.